RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 250 పేజీలు - 08 బుధవారం 05 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు పరిష్కారం: పవన్ కల్యాణ్

జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు

తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం

నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్

**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు 4:** జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు మిగతా 2లో...

## పారదర్శకంగా పోలీస్ ఉద్యోగ నియామకాలు

### - పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా

### - అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 4:** పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. నియమ, నిబంధనలనుసరించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీని ఆదేశించారు. కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటలీజెన్స్ విభాగం పూర్తి మిగతా 2లో...



## ట్రంప్ తాజా సుంకాలు చట్టవిరుద్ధం

### కోర్టులో వ్యాజ్యం వేసిన అమెరికా రాష్ట్రాలు



**తొలి అక్షరం/వాషింగ్టన్,ఆగస్టు 4:** భారత్ సహా 60 వాణిజ్య భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతి అవుతున్న వస్తువులపై 10 నుంచి 12.5 శాతం వరకూ కొత్తగా సుంకాలు విధించాలని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై అమెరికాలోని ఇరవై ఐదు రాష్ట్రాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ సుంకాలు అక్రమమైనవని, ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసిన దిగుమతి పన్నుల స్థానంలో ట్రంప్ ప్రభుత్వం వీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేసిందని ఆరోపించాయి. సుంకాల విధింపును కొట్టివేయాలని, వాటిని చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించి ఇప్పటికే వసూలు చేసిన సొమ్మును తిరిగి వాపసు చేసేలా చూడాలని యూఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌లో దాఖలు చేసిన వ్యాజ్యంలో ఆ రాష్ట్రాలు అభ్యర్థించాయి. 59 రాష్ట్రాలు, యూరోపియన్ యూనియన్‌పై గత నెలలో విధించిన సుంకాలు అమెరికా దిగుమతు లలో 99.4 శాతం వాటాను కలిగి ఉన్నాయని రాష్ట్రాలు వాదించాయి. కార్మికులతో బలవంతంగా పనులు చేయించి తయారు చేసిన వస్తువుల దిగుమతులను ఆపాలని కోరినప్పటికీ ఆయా దేశాలు పట్టించుకోలేదని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. 'సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలిన తర్వాత మిగతా 2లో...

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

### - మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 4:** బీఆర్ఎస్ సిద్ధిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్య లు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మిగతా 2లో...






## పోటెత్తుతున్న వరద..

వేగంగా నిండుతున్న శ్రీశైలం డ్యామ్

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద

నాగార్జునసాగర్ ఇన్‌ఫ్లో 900 క్యూసెక్కులు

## గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..

15 ఏళ్లలోపు పిల్లలకు ఎక్కువ ప్రమాదం

జ్వరం తర్వాత మెదడుపై దాడి చేసే అవకాశం

టీకా, ప్రత్యేక మందు ప్రస్తుతం లేవు

లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి

కీటకాల నుంచి రక్షణే ప్రధాన నివారణ




## పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు

కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు

కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం

ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 4:**

ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్-ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. మిగతా 2లో...

## జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

### పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!

ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు

రెండేళ్లు దాటితే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం

దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు

గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 4:**
దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. మిగతా 2లో...

## ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 4:**
తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-÷బైర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. మిగతా 2లో...



## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు

కమిషనర్ లేక గాలిలోదీపం

దీపంలా వైద్యవిధాన పరిషత్

సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 4:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక మిగతా 2లో...



# తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

**మొదటిపేజీ తరువాయి**

మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు.

తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# పారదర్శకంగా పోలీస్ ఉద్యోగ నియామకాలు

**మొదటిపేజీ తరువాయి**



అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ వివి.శ్రీనివాస రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తుతున్న వరద..

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 4 :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఐదు రోజుల క్రితం ప్రవాహం ప్రారంభమైన సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో 92.048 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఈ సాయంత్రానికి ఈ నిల్వలు 100 టీఎంసీల మార్కును దాటుతాయని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.శ్రీశైలం జలాశయం: జూరాల నుంచి సోమవారం 2.21 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రోజుకు లక్ష క్యూసెక్కులకు పైగా వచ్చే ఈ వరద ఉధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యామ్ సీఈ కబీర్ బాషా తెలిపారు.ఎగువ కర్ణాటక ప్రాజెక్టులు: ఆలమట్టి డ్యామ్‌లోకి 1,25,855 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, దిగువకు 1.50 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టులోకి 1,28,954 క్యూసెక్కులు వస్తుండగా, 1,40,880 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.జూరాల ... తుంగభద్ర: నారాయణపూర్ నుంచి వస్తున్న నీటికి భీమా నది వరద జలాలు తోడవడంతో జూరాలకు ఏకంగా 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. వచ్చిన వరదను దృష్టిలో ఉంచుకొని జూరాల నుంచి 2,21,765 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. తుంగభద్ర డ్యామ్‌లోకి 57,785 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 136 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఎగువ నుంచి 900 క్యూసెక్కులు వస్తున్నాయి. పులిచింతలలో 28.91 టీఎంసీల నీటినిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజీలోకి 6,958 క్యూసెక్కులు చేరుతుండగా, 6,499 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి**



పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

## జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

**మొదటిపేజీ తరువాయి**

లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు.తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు.బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

**మొదటిపేజీ తరువాయి**

సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-్గ÷బైర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-్గ÷బైర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

# ట్రంప్ తాజా సుంకాలు చట్టవిరుద్ధం

**మొదటిపేజీ తరువాయి**

ట్రంప్ ప్రభుత్వం కుటుంబాలు, వ్యాపారాలపై కొత్త టారిఫ్‌లతో భారం మోపాలని మరోసారి ప్రయత్నిస్తోంది' అని న్యూయార్క్ అటార్నీ జనరల్ లెతితియా జేమ్స్ ఓ ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం తన చర్యను ఏ విధంగా సమర్థించుకుంటున్నప్పటికీ తాను కోరుకున్న దేశాలపై అధిక సుంకాలు విధించేందుకు దేశాధ్యక్షుడికి అధికారం లేదని అమెరికా చట్టం, రాజ్యాంగం స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో వ్యాజ్యం వేసిన రాష్ట్రాలలో న్యూయార్క్, కాలిఫోర్నియా, ఇల్లినాయిస్, మాసాచూసెట్స్, వాషింగ్టన్, విల్కాన్సిన్ సహా 18 రాష్ట్రాలు, కెంటుకీ, పెన్సిల్వేనియా గవర్నర్లు ఉన్నారు. విముక్తి దినోత్సవం సందర్భంగా ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా న్యాయస్థానం గతంలో తీర్పు ఇవ్వడంతో 1974వ సంవత్సరపు వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద కొత్తగా ముందుకు తెచ్చిన టారిఫ్‌లు గత నెల నుంచే అమలులోకి వచ్చాయి. ఈ కొత్త సుంకాల కారణంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, జపాన్, నార్వే, తైవాన్, చైనాలపై బాగా ప్రభావం పడుతుంది. కాగా ట్రంప్ తన కార్యనిర్వాహక అధికారాన్ని అతిక్రమించారంటూ రెండు చిన్న వ్యాపార సంస్థల తరఫున లిబర్టీ జస్టిస్ సెంటర్ కూడా విడిగా వ్యాజ్యాన్ని వేసింది. బలవంతంగా పనులు చేయిస్తున్నారన్న పేరుతో ప్రభుత్వం సుంకాలను భారీగా పెంచిందని, ఇది వినియోగదారులపై అధిక ఆర్థిక భారాన్ని మోపిందని న్యూయార్క్ గవర్నర్ కాథీ హోచల్ విమర్శించారు.

# గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..


**తొలి అక్షరం/గుజరాత్,ఆగస్టు 4:** గుజరాత్‌లో చండీపుర వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటివరకు 22 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరో 35 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. సాధారణ జ్వరంలా మొదలయ్యే ఈ ఇన్‌ఫెక్షన్ కొన్ని గంటల్లోనే మెదడుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అసలు చండీపుర వైరస్ అంటే ఏంటి? ఇది ఎలా వ్యాపిస్తుంది? లక్షణాలు ఏంటి? చికిత్స ఉందా? తెలుసుకుందాం..

### ఏంటీ వైరస్?

రాబ్డోవిరిడే కుటుంబానికి చెందినదే ఈ చండీపుర వైరస్ (సీహెచ్‌పీవీ). దీన్ని తొలిసారి 1965లో భారత్‌లో గుర్తించారు. వర్షాకాలంలో ఎక్కువగా కనిపించే శాండ్‌ఫ్లై (ఇసుక ఈగ) వల్ల ఇది వ్యాపిస్తుంది. మనుషుల నుంచి మనుషులకు ఈ వైరస్ సోకినట్లు ఇప్పటివరకు ఆధారాలు లేవు.

### ఎవరికి ఎక్కువ ప్రమాదం?

ఈ వైరస్ ఎక్కువగా 15 ఏళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, శాండ్‌ఫ్లైలు ఎక్కువగా ఉండే చోట్ల ప్రమాదం అధికంగా ఉంటుంది. వర్షాకాలంలో ఈగల సంఖ్య పెరగడంతో వైరస్ వ్యాప్తి కూడా ఎక్కువగా కనిపిస్తుంది.



### మొదట కనిపించే లక్షణాలు ఏవి?

ప్రారంభంలో ఈ వైరస్‌ను గుర్తించడం కాస్త కష్టం. ఎందుకంటే మొదట సాధారణ వైరల్ జ్వరంలాగే కనిపిస్తుంది. జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం, ఫ్లూ లక్షణాలు ఉంటాయి. ఈ దశలో చాలామంది సాధారణ జ్వరంగా భావించే అవకాశం ఉంటుంది.

### ఎందుకు ప్రమాదకరం?

కొంతమంది చిన్నారుల్లో వైరస్ చాలా వేగంగా మెదడుపై దాడి చేస్తుంది. దీంతో మెదడు వాపు (ఎన్‌సెఫలైటిస్) వస్తుంది. ఆ తర్వాత పరిస్థితి గంటల వ్యవధిలోనే విషమించవచ్చు.

### తీవ్రమైన లక్షణాలు ఇవీ..

మూర్ఛ, స్పృహ కోల్పోవడం, కోమాలోకి వెళ్లడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందుల వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని కేసుల్లో ఆసుపత్రిలో చేరిన 48 నుంచి 72 గంటల్లోనే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

### చికిత్స ఉందా?

ప్రస్తుతం చండీపుర వైరస్‌కు ప్రత్యేకంగా పనిచేసే మందు లేదు. టీకా కూడా అందుబాటులో లేదు. రోగికి కనిపించే లక్షణాలను బట్టి చికిత్స అందిస్తారు. శ్వాస, రక్తపోటు వంటి కీలక అవయవాల పనితీరును నిలకడగా ఉంచే ప్రయత్నం చేస్తారు. అందుకే లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లడం కీలకం.

### ఎలా జాగ్రత్త పడాలి?

చండీపుర వైరస్‌కు ప్రత్యేక టీకా లేకపోవడంతో నివారణే ఉత్తమ మార్గం. శాండ్‌ఫ్లై కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పూర్తి చేతులు కవర్ అయ్యేలా దుస్తులు వేయాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కీటకనాశక ద్రావణాలు, దోమతెరలు ఉపయోగించాలి. జ్వరం, వాంతులు, మూర్ఛలు కనిపిస్తే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

### ఎందుకు అప్రమత్తంగా ఉండాలి?

చండీపుర వైరస్ చాలా అరుదుగా కనిపించినా, ఒకసారి సోకితే వేగంగా తీవ్ర స్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. అందుకే పిల్లల్లో సాధారణ జ్వరంతో పాటు నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

**మొదటిపేజీ తరువాయి**

3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ-ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

**మొదటిపేజీ తరువాయి**

గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ÷ఎఖ పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పేదలకు ఉచిత న్యాయం అందించడమే నిజమైన ప్రజాసేవ

**- సీనియర్ న్యాయవాది,సంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు**

**- ఘనంగా అడ్వకేట్ చిత్తారి అనంతయ్య నూతన కార్యాలయ ప్రారంభోత్సవం**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు4:** సమాజంలో అణగారిన వర్గాలు,దళితులు,ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజలకు నిత్యం అండగా నిలుస్తూ ఉచితంగా న్యాయ సలహాలు అందించాలని సీనియర్ న్యాయవాది, సంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు పిలుపునిచ్చారు. సంగారెడ్డి పట్టణంలోని 11వ వార్డు నందు రిటైర్డ్ క్లాస్-1 ఆఫీసర్, అడ్వకేట్ చిత్తారి అనంతయ్య నూతనంగా ఏర్పాటు చేసిన న్యాయవాద కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆగస్టు 2న అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చంటి ప్రభు ముఖ్య అతిథిగా హాజరై, ఆఫీసును ప్రారంభించారు. **బాధితులకు కొండంత అండగా నిలవాలి:** ఈ సందర్భంగా ముఖ్య అతిథి చంటి ప్రభు మాట్లాడుతూ...జీవితాంతం ప్రభుత్వ అధికారిగా సేవలు అందించి, ఇప్పుడు న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టిన అనంతయ్య సమాజంలోని పేదలకు, దళితులకు సత్వర న్యాయం దక్కేలా చూడాలని సూచించారు.చట్టం ముందు అందరూ సమానులేనని, నిరుపేదలకు ఉచిత న్యాయం అందించి వారికి కొండంత అండగా నిలవాలని ఆకాంక్షించారు. **సూచనలను నిష్టతో ఆచరిస్తా: అనంతయ్య** చంటి ప్రభు సూచనలపై చిత్తారి అనంతయ్య ధన్యవాదాలు తెలుపుతూ స్పందించారు.చంటి ప్రభు ఇచ్చిన సలహాలను,సూచనలను తప్పకుండా ఆచరిస్తానని వాగ్దానం చేశారు.న్యాయం కోసం వచ్చే ప్రతీ పేదవాడికి ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తూ...వారి హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.కార్యక్రమానంతరం విచ్చేసిన అతిథులకు,బంధుమిత్రులకు చిత్తారి అనంతయ్య ఆప్యాయంగా తేనేటి విందును ఏర్పాటు చేశారు. విందులో పాల్గొన్న ప్రముఖులు అనంతయ్యకి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. **హాజరైన ప్రముఖులు** ఈ ప్రారంభోత్సవ వేడుకలో గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ శరీగిరి చంద్రశేఖర్, జిల్లా కోర్టు మున్షి బాబా, పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు శ్రీ మోహన్, శ్రీనివాస్, లెక్చరర్ శ్రీ తురుపాటి శివ కోటయ్యలతో పాటు చిత్తారి గురుపాదం,శ్రీనివాసులు, చిత్తారి సంగమేశ్వర్, చిత్తారి సత్యనారాయణమూర్తి, కపిరి లక్ష్మయ్య తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# భారీగా అక్రమ నల్ల బెల్లం పట్టివేత

- 45 బస్తాల నల్ల బెల్లం (2,250 కేజీలు),రెండు వాహనాలు స్వాధీనం
- ఒకరు అరెస్ట్..మరొకరి కోసం పోలీసుల గాలింపు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఆగస్టు4:** తొర్రూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నల్ల బెల్లాన్ని రవాణా చేస్తున్న ముఠాపై పోలీసులు దాడి చేసి భారీగా నల్ల బెల్లాన్ని, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం తొర్రూరు పరిధిలోని ప్రధాన ప్రాంతాల్లో వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ క్రమంలో నిషేధిత నల్ల బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అడ్డుకున్నారు.అధికారులను గమనించిన నిందితుల్లో ఒకరైన వ్యక్తి అక్కడికక్కడే పరారయ్యాడు.పోలీసులు వెంటనే స్పందించి నిందితుల్లో ఒక్కరిని అదుపులోకి తీసుకోగా,పరారీలో ఉన్న ఇంకో వ్యక్తి కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపడుతున్నారు. **స్వాధీనం చేసుకున్న సొత్తు:** నల్ల బెల్లం: 45 బస్తాలు (సుమారు 2,250 కిలోలు) వాహనాలు: ఒక స్విఫ్ట్ కార్,ఒక అశోక్ లేలాండ్ మినీ వాహనం ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి,అక్రమ రవాణా వెనుక ఉన్న ఇతర వ్యక్తులపై దర్యాప్తు వేగవంతం చేశారు.నాటు సారా తయారీకి వినియోగించే ఇటువంటి నిషేధిత పదార్థాల అక్రమ విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# విలేకరులపై దుర్భాషలాడిన అంగన్వాడీ టీచర్

- అంగన్వాడి కేంద్రం తనిఖీకి వచ్చిన సిడిపివో ముందే విలేకరులపై దుర్భాష
- చోద్యం చూసిన సిడిపివో
- అంగన్వాడి టీచర్ అంభిక, ఆయా కవితకు మెమోలు జారీ చేసిన సిడిపివో రేష్మ



**పెద్దవంగర,ఆగస్టు 04తొలి అక్షరం :** మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన రెండో అంగన్వాడి కేంద్రానికి తాళం వేసి ఉండి సమయపాలన పాటించడం లేదంటూ మంగళవారం పలు దినపత్రికలలో వచ్చిన వార్తలకు స్పందించిన సిడిపివో రేష్మ సంబంధిత అధికారులతో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సమయపాలన పాటించని అంగన్వాడి కేంద్రంపై సిడిపివో రేష్మ అధికారులతో కలిసి తనిఖీకి వెళ్లడంతో విషయం తెలుసుకున్న పత్రిక విలేకరులు అంగన్వాడి కేంద్రానికి వెళ్లారు. అంగన్వాడి కేంద్రానికి ఎందుకు వచ్చారు అంటూ అంగన్వాడీ కేంద్రం టీచర్ రంగు అంభిక విలేకరులపై దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడింది. ఎందుకు వచ్చారంటూ నేను కూడా అంగన్వాడి టీచర్ జాబుకు రిజైన్ చేసి మీ అంతు చూస్తా.. అంటూ తనిఖీకి వచ్చిన సిడిపివో ఎదుటే బెదిరింపులకు పాల్పడింది. దీంతో పత్రికా విలేకరులు సమస్యలపై వార్తలు రాయొద్దా అంటూ అంగన్వాడీ టీచర్ అంభికను అడగడంతో, ఆమె విలేకరులను ఇష్టానుసారంగా దూషించింది. అంగన్వాడి కేంద్రానికి తనిఖీకి వచ్చిన సిడిపివో నీకేం అవసరం అంటూ అంగన్వాడి టీచర్ పై ఆగ్రహించింది. అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి నిజా నిజాలను తెలుసుకొని అంగన్వాడీ టీచర్ రంగు అంభిక, ఆయా కవితకు మెమోలను జారీ చేసింది. జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్ కు తెలపడం జరుగుతుందని, ఘటనపై మూడు రోజులలో వివరణ ఇవ్వాలని అంగన్వాడీ టీచర్, ఆయకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని సిడిపివో తెలిపారు.

# దండు మల్కాపురం గ్రామసభలో రసాభాస

**రూ.54 లక్షల నిధుల వ్యవహారంపై వివరణ కోరుతూ గ్రామసభ బహిష్కరణ.. కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్ గిర్కటి నిరంజన్ గౌడ్ దండు మల్కాపురం సర్పంచ్**



**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 4:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా ముగిసింది. గ్రామపంచాయతీ నిధుల వ్యవహారంపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ప్రశ్నలు సంధించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం గ్రామస్తులు గ్రామసభను బహిష్కరించి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి నినాదాలు చేశారు.గ్రామసభలో సర్పంచ్ గిర్కాటి నిరంజన్, గ్రామ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. సమావేశంలో పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రస్తుత పాలకవర్గం ఏర్పడకముందు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీ నిధుల్లో సుమారు రూ.1.20 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఆరోపించారు. వాటిలో కొంత మొత్తం రికవరీ చేసినప్పటికీ, ఇంకా రూ.54 లక్షల వ్యవహారంపై గత నాలుగు నెలలుగా వివరణ కోరినా గ్రామ కార్యదర్శి స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని అన్నారు.ఈ అంశంపై గ్రామసభలోనే పూర్తి వివరాలు వెల్లడించాలని గ్రామ కార్యదర్శిని నిలదీశారు. ఆమె సమాధానం సంతృప్తికరంగా లేదని పేర్కొంటూ గ్రామస్తులు గ్రామసభను బహిష్కరించి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గిర్కాటి నిరంజన్ మాట్లాడుతూ, తాను బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్ కావడంతో గ్రామ అభివృద్ధి, నిధుల నిర్వహణలో తమకు సహకారం అందడం లేదని ఆరోపించారు. సర్పంచ్‌ల శిక్షణ పూర్తయిన తర్వాత గ్రామపంచాయతీ రిజిస్టర్లు, రికార్డులు ఇవ్వాలని కోరినా కార్యదర్శి సహకరించడం లేదన్నారు. అధికార పార్టీ నాయకుల అండతోనే ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. గ్రామ సర్పంచ్ అయిన తనకే సమాచార హక్కు చట్టం ద్వారా రికార్డులు పొందాలని సూచించడం విడ్డూరంగా ఉందన్నారు.గ్రామ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్‌తో పాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని సర్పంచ్ పేర్కొన్నారు. గత పాలనలో జరిగినట్లు ఆరోపిస్తున్న రూ.54 లక్షల నిధుల వ్యవహారంపై పూర్తి వివరాలు వెల్లడించే వరకు గ్రామస్తులు తనను కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలోకి అనుమతించడం లేదని తెలిపారు. ఈ అంశంపై గ్రామ కార్యదర్శి ప్రజలకు పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాగా, గ్రామస్తులు మరియు సర్పంచ్ చేసిన ఆరోపణలపై గ్రామ కార్యదర్శి రమాదేవి స్పందన తెలియాల్సి ఉంది.

# కొమ్ములవంచలో ఉచిత వైద్య శిబిరం

**- బాలవికాస్ ఆధ్వర్యంలో 200 మందికి బీపీ, షుగర్ పరీక్షలు మందుల పంపిణీ**




**తొలిఅక్షరం/నర్సింహుల పేట ఆగష్టు 4:** నర్సింహులపేటమండలంలోని కొమ్ములవంచ గ్రామంలో బాలవికాస్ ఆధ్వర్యంలో, తొర్రూర్ మెడికేర్ హాస్పిటల్ సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పుప్పాల రవీందర్, ఉపసర్పంచ్ డొనికేని రామ్మూర్తి, గ్రామ కార్యదర్శి వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల రవీందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇలాంటి ఆరోగ్య సేవలను అందించిన బాలవికాస్ సంస్థను అభినందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తొర్రూర్ మెడికేర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి నరుకుట్టి రాములు మాట్లాడుతూ, తమ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓపీ ఛార్జీలు లేకుండా వైద్య సేవలు అందించడంతో పాటు మందులు, వైద్య పరీక్షలపై ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపారు. అలాగే గ్రామానికి అవసరమైన సమయంలో అంబులెన్స్ సౌకర్యాన్ని అందుబాటులో ఉంచుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బాలవికాస్ కోఆర్డినేటర్లు గుగ్గిళ్ల స్వర్ణలత, గుగ్గిళ్ల స్వరూప రాణి, కారోబార్ ఎండీ షఫీ, లీడర్లు గోపారం ధనమ్మ, దాసరోజు అరుణ, పానుగంటి విజయ, గుండగాని సుమతి, డొనికేని చంద్రకళ, దాసరోజు లలిత, డొనికేని వినోద్, దాసరోజు సత్యనారాయణతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రికి సీతారామ జలాలు అందించాలి

- స్థానిక రైతాంగానికి ప్రతి ఎకరానికి నీరు ఇవ్వాలి
- ధరల పెరుగుదల కార్మిక చట్టాలపై దాడిని ప్రతిఘటిద్దాం
- పెండింగులో ఉన్న పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి
- 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో దేశవ్యాపిత నిరసనలు
- 6 నుంచి 'ప్రజాచైతన్య యాత్రలు'
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా




**తొలి అక్షరం/భద్రాద్రి ,కొత్తగూడెం, ఆగస్టు 4:** సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7,80,000 ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం కేవలం 2,40,000 ఎకరాలకే నీరు అందే పరిస్థితి ఉందన్నారు. సుమారు 100 కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు తవ్వి స్థానిక ప్రజలను నిర్వాసితులను చేసినప్పటికీ పూర్తి స్థాయిలో జిల్లా రైతాంగానికి సాగునీరు అందించకపోవడం దుర్మార్గమైదన్నారు. ఆయకట్టు పరిధిని పెంచి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లోని చెరువులను నింపి సాగునీరు అందించాలని కోరారు. నిత్యావసరాలు పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలన్నారు. కేంద్రం మార్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని స్పష్టం చేశారు. మతోన్మాద శక్తుల నుంచి దేశ ఐక్యతను రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలో మిగిలిన 73,000 ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త ప్లాంటును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలానికి ఆనుకుని ఉన్న 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని కోరారు. విద్యా వైద్య రంగాలను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు "ప్రజా చైతన్య యాత్రలు" అందులో భాగంగా జాతీయ, జిల్లా స్థాయి సమస్యలపై భద్రాద్రి జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలను గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో లక్షలాది మందితో "దేశంలో మార్పు కోసం" భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. యాత్రలకు అన్నివర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, చంద్రగిరి శ్రీనివాసరావు, వి.పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ళ వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు మురళి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పెద్దవంగర ఆగష్టు 4తొలి అక్షరం:** మండలంలోని కొరిపెల్లి గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రంగు మురళి తల్లి రంగు వినోద ఇటీవల అకాల మరణం చెందగా, ఈరోజు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత రంగు వినోద గారికి నివాళులర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రంగు మురళి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ మరియు తాము ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్. సీతారామ్. సైదులు. తదితరులు పాల్గొన్నారు

# ఉండ్రాతి వెంకన్న మృతదేవానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండ్రాతి వెంకన్న మృతదేవానికి నివాళులర్పించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం సర్పంచులు గర్దాస్ విక్రమ్ కోనూరు సాయికుమార్ మాజీ ఎంపీటీసీలు గాదె పారిజాత ఎండి ఆమీర్ మాజీ సర్పంచ్ దోగ్గిపర్తి జానకిరాములు గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ళ అశోక్ ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్ వార్డు మెంబర్లు మేకల రాములు కోనూరు లక్ష్మమ్మ నాయకులు మామిడిపండు రెడ్డి ఆవుల శ్రీధర్ తాళ్ల వెంకటేశం ఎడవల్లి నరసింహ కోనూరు మల్లేశం మేడి సిద్ధు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పండ్ల మొక్కను నాటించిన వనప్రేమికుడు నల్గొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 4:** వరంగల్ జిల్లా నెక్కొండ తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు గ్రహీత వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కార్యాలయం ఆవరణలో నేరేడు రావి, కొన్ని పూల మొక్కలను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతూ స్వయంకృషితో మొక్కలను తెచ్చి నాటించి సంరక్షణ చేసి చెట్లను పెంచడం ఇతనీ సేవ ముందు తరాలకు ఆదర్శనీయమని సమ్మయ్యను అభినందించారు. నాయబ్ తహసిల్దార్ పల్లకొండ రవి ఎం ఆర్ ఐ హంస నరేందర్ సీనియర్ అసిస్టెంట్ శ్యామ్ జూనియర్ అసిస్టెంట్ కర్ణ కంటి రాజేష్ లక్ష్మి పాషా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రిజిస్ట్రేషన్ ప్రెస్‌క్లబ్ ఒక్కటే ఉంది

- కమిటీల పేరుతో ప్రెస్ క్లబ్ ను విఛ్చిన్నం చేస్తే సహించం
- సత్య పిడిఎఫ్ న్యూస్ ముసుగులో వసూల్ దంద
- ఉద్యోగులను పీడిస్తూ వసూళ్లకు పాల్పడుతున్న వైనం
- ఒక్కో వార్తకు ఒక్కో రేటు



**పెద్దవంగర; ఆగస్టు 4తొలి అక్షరం ;** కమిటీల పేరుతో ప్రెస్ క్లబ్ ను విచ్చినం చేస్తే సహించేది లేదని రిజిస్ట్రేషన్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డా,కుమ్మరి రామ్మూర్తి హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలో రిజిస్ట్రేషన్ అయిన ప్రెస్ క్లబ్ ఒక్కటి మాత్రమే ఉందని, దానిని చీల్చడానికి ప్రయత్నిస్తే సహించబోమని అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఓ ప్రముఖ పత్రికలో పనిచేస్తూ వసూళ్ల పరంపరకు తెరలేపుతున్నాడని, మండలంలో తెర వెనుక షాడోసత్య పిడిఎఫ్ పేపర్ ను అడ్డుపెట్టుకొని వసూళ్లకు తెరలేపుతున్నాడు. కంప్యూటర్లో డీటీపీ చేసి సత్య న్యూస్ పేపర్ అని ట్యాగ్ తగిలించి పిడిఎఫ్ చేసి మండల గ్రూపులలో కటింగ్ లు పెడుతున్నారు. ఒక్కో వార్తకు ఒక్కో రేటు. ఉద్యోగులు పదవి విరమణ పొందితే రూ. 10,000 వేల ప్యాకేజీ తీసుకొని వార్త రాస్తున్నాడు. మండలంలో జరుగుతున్న స్పాట్ వార్తలకు ఒక్కో దానికి 500 నుంచి 2,000 వసూలు చేసి సత్య న్యూస్ లో వార్త పంపిస్తున్నాడు. ఎన్నికల ముందు సర్వే పేరుతో లక్షలు దండుకుంటున్నాడు. సర్పంచికి సర్వే చేస్తే ఒక లక్ష, ఎంపీటీసీ, ఎంపీపీ సర్వే చేస్తే లక్ష యాభై వేలు , ఎమ్మెల్యే ఎలక్షన్లో సర్వే చేస్తే 10 లక్షలు వసూలు చేస్తున్నాడని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. చివరికి కిరాణం షాపులో కూడా షాంపూలు ఎత్తుకెళ్తున్న వైనం మండలంలో కనిపిస్తున్నదని , ఆశా వర్కర్లు, అంగనవాడి టీచర్లు, హెల్త్ సబ్ సెంటర్ ల ఉద్యోగులను పీడిస్తూ వసూలు చేస్తున్నాడన్నారు . మండలంలో రిజిస్ట్రేషన్ అయిన ప్రెస్ క్లబ్ ఉండగా .. తన సొంత ప్రయోజనాల కోసం చిన్నాచితక అమాయకమైన నలుగురిని వెంటేసుకొని దానికి ప్రెస్ క్లబ్ అని పేరు పెట్టి వారికి తెలియకుండా వసూళ్లకు పాల్పడుతున్నాడు. మండలంలో ప్రముఖ విలేఖరి గురించి చర్చనీయాంశంగా మారిందన్నారు. నైతిక విలువలు లేని క్లబ్ ను ఏర్పాటు చేస్తూ అధికారులను, ఉద్యోగులను, ప్రజా ప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించబోమని తెలిపారు. మండలంలోని అధికారులు, ఉద్యోగులు , ప్రజాప్రతినిధులు గమనించగలరని రిజిస్ట్రేషన్ ప్రెస్ క్లబ్ సభ్యులు కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గుల్లపల్లి సదానందం, ప్రధాన కార్యదర్శి పానుగోతు బాలాజీ,ఉపాధ్యక్షుడు రాయారపు రాజు, కోశాధికారి సుధగాని యాకయ్య, సభ్యులు తులసి వేణు, గంగారపు మధు, చింతల ఐలయ్య, కూతాటి రమేష్, మల్లేష్, చైతన్య శర్మ తదితరులు ఉన్నారు.

# రామన్నపేట ఏరియా హాస్పిటల్‌నీ పరిశీలించి రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గురించి తెలుసుకొని ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉంటలేరని ప్రతిరోజు నలుగురు డాక్టర్లు ఉండాలి కానీ ఒక్క డాక్టర్ మాత్రమే విధుల్లో ఉండడం జరిగింది ఉదయం ఓపీ సమయంలో మాత్రమే నాలుగు గంటలు ఉండి తర్వాత వారి యొక్క ప్రైవేట్ క్లినిక్ లకు వెళ్లి వైద్యం చేస్తున్నారు దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక వచ్చిన రోగులను నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపించడం జరుగుతుంది పాము కరిసిన కుక్క కరిసిన గర్భిణీ స్త్రీలను కూడా మందులు లేవని సరైన సదుపాయాలు లేవని నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపి ఇవ్వడం జరుగుతుంది గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వసతులు కల్పించి డాక్టర్లను ఉంచి గర్భిణీ స్త్రీలకు ఇక్కడే డెలివరీలు చేసి కెసిఆర్ కిట్ ఇచ్చి న్యూట్రిషన్ కిట్టు వారికి ప్రభుత్వం నుంచి13000 ఆర్థిక సాయం చేసి వారి ఇంటి దగ్గరకు తీసుకెళ్లి దించి వేయడం జరిగేది గత ప్రభుత్వంలో 11 కోట్లతో ఆసుపత్రి నూతన భవనమునకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ ప్రభుత్వము వచ్చి 33 నెలలైనా ఇప్పటివరకు ఆస్పత్రి మీద ప్రజల మీద ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టి పెట్టడం లేదు ఈ మధ్యనే ఈ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రామన్నపేటకు వచ్చి మూడు నెలల్లో ఆసుపత్రి భవనాలను పూర్తిచేసి ఆ ఫోటోలను హరీష్ రావుకు పంపిస్తానని చెప్పడం జరిగింది చెప్పిన మాటలకు ఇప్పటికే ఒక నెల పూర్తయింది ఇచ్చిన మాట ప్రకారం ఇంకో రెండు నెలల్లో ఆసుపత్రి భవనాలు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సాయం అందించాలని మంత్రి ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పోష బోయిన. మల్లేశం పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాసు విక్రమ్ బోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ లక్ష్మాపురం సర్పంచ్ పులిపలుపుల సునీత వీరస్వామి మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఆమీర్ తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ రామన్నపేట పట్టణ మాజీ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న బొడ్డు అల్లయ్య గుండాల రాంబాబు ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి కర్రె శ్రీను ఎండి ఆరిఫ్ పోషబోయిన భద్రయ్య యాదగిరి కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాల్యపు బడి బాటల గుర్తులు...

నాకు ఇంకా గుర్తున్నాయి
బాల్యపు బడి భాటల గుర్తులు
నాటి చిలిపి చేష్టల స్మృతులు
జ్ఞాన సముపార్జనకై
తోవను చూపించిన
దూళిమయ దారి తెన్నులు
నాకింకా గుర్తుంది
చదువు సైనికులమై
వీపున పుస్తకాల సంచులతో గమ్యం వైపు
గంతులేసుకుంటూ నడిచిన దారులు
నాకింకా గుర్తున్నాయి
భయ,భక్తుల
ప్రేమ,లాలిత
నవ్వుల పువ్వుల మకరందాలు
బాల్యపు అమాయక
ముఖారవిందాలు.
నాకింకా గుర్తున్నాయి
లింగ బేధాలు లేక
ఒకే శ్రేణిలో
ఆశీనులమైన
గతి మార్చిన
ఆ తరగతి గదులు
నాకింకా గుర్తున్నాయి
క్రీడా మైదాన మట్టి ధూళిలో దుంకాడి
గంధపు పూతగా
దేహానికి పూసుకున్న
మాలిన్య మిళిత
మధుర జ్ఞాపకాలు
నాకింకా గుర్తున్నాయి
సహచరుల భుజాలపై
చేతులేసి దన్నుగా నడిచిన దండి సంగడీలు
వర్ణ,వర్గ అంతరాలు లేని
దొంతరుల జ్ఞాపకపుటలు
నాకింకా గుర్తున్నాయి
వైషమ్యాలు లేని
బాల్యపు మమకార స్నేహపు నిర్మల నిలువుటద్దాలు
నాకింకా గుర్తున్నాయి
పాఠశాలలో గురువులు
నిగ్రహంతో బోధించిన నీతి బోధనలు
జీవిత కాల సాఫల్య
దైవానుగ్రహ విగ్రహ రూపాలు
మనిషిగా నేను చెదిరిపోతే తప్ప
నా బాల్యపు గుర్తులు చెదిరిపోవు
దేహంగా నేను ఉన్నంత కాలం
నా బాల్యమిత్రులను భవిష్యత్తును పంచిన గురువులను దైవంగా భావిస్తు జీవిస్తూ ఉంటాను.....

– రచన పప్పుల,వెంకన్న ఇనుగుర్తి





# పాముకాటుతో వ్యక్తి మృతి

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మునిపంపుల గ్రామానికి చెందిన ఉండ్రాతి వెంకన్న (33), కూలీ మృతి చెందిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయబడినది. ఫిర్యాదుదారు ఉండ్రాతి నవనీత, భర్త వెంకన్న, వయస్సు 27 సంవత్సరాలు, నివాసం మునిపంపుల గ్రామం ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మృతుడు ఉండ్రాతి వెంకన్న భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తుండగా 31-07-2026 తేదీన కొత్తగూడెం గ్రామంలో ఇంటి నిర్మాణ పనుల వద్ద పని చేస్తున్న సమయంలో విషపూరిత పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రభుత్వ ఆసుపత్రి, రామన్నపేటకు తరలించగా, వైద్యులు మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అనంతరం పరిస్థితి విషమించడంతో నల్గొండలోని పెరుమాండ్ల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ 03-08-2026 తేదీన మధ్యాహ్నం సుమారు 3:00 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై జి సతీష్ పత్రికా ప్రకటనలో తెలిపినారు

# ఎన్‌పి ఆర్‌డి వెంటనే స్పందించిన పింఛన్ మంజూరు చేసిన ఇండియా నాయకులు

- ఎన్‌పిఆర్‌డి నెక్కొండ మండల అధ్యక్షులు అనంతుల వీరేష్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పుట్టినప్పటి నుండి "24 ఏళ్ల పసిపాప" శీర్షికతో ప్రచురితమైన దివ్యాంగ యువతి దయనీయ పరిస్థితిపై స్పందిస్తూ, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్ పి ఆర్ డి ఇండియా) నెక్కొండ మండల అధ్యక్షులు అనంతుల వీరేష్ బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. బాధిత యువతి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సమస్యను సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, దివ్యాంగురాలికి అవసరమైన వైద్య చికిత్స, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, పింఛన్ తదితర హక్కులు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అనంతుల వీరేష్ మాట్లాడుతూ "దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం యన్ పి ఆర్ డిఇండియా ఎల్లప్పుడూ ముందుంటుంది. ఈ కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపడతాం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి కుటుంబాలకు అండగా నిలవాలి" అని పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం యన్ పి ఆర్ డి ఇండియాఈ కార్యక్రమం లోనెక్కొండ మండల అధ్యక్షులు, యన్ పి ఆర్ డి ఇండియా అనంతుల వీరేష్, విజయ.

# పాత బ్రిడ్జి రిపేర్‌కు 50 లక్షలు,నూతన బ్రిడ్జి

**పాత బిల్లులు 16 కోట్లు**

**ఇచ్చిన ఘనత నాయినిదే**

**62వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్**

**జక్కుల రవీందర్ యాదవ్**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** బీజేపీ మాజీ అధ్యక్షురాలు రావు పద్మ కాజీపేట ఫాతిమా ఫ్లైఓవర్ బ్రిడ్జి విషయమై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ కాజీపేట తాజా మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ...మా ప్రియతమ నాయకుడు,పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కాజీపేట ఫాతిమా నూతన ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వస్తున్న అవాస్తవ ప్రచారాలను ఖండిస్తున్నామని అన్నారు.ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక రివ్యూ సమావేశంలో అధికారులతో చర్చించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించిన ఘనత ఆయనకే చెందుతుందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు.అలాగే కాజీపేట ప్రజల కోసం నిజంగా పని చేయాలనుకుంటే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80% ఉద్యోగాలు కల్పించేలా కాజీపేట ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేసే విధంగా బిజెపి మన రాష్ట్రంలో ఉన్న ఎంపీలతో చర్చించి కాజీపేట అభివృద్ధిపై కృషి చేయాలని రావు పద్మ ప్రశ్నించారు.పాత బ్రిడ్జి రిపేర్ పనులకు 50 లక్షలు,నూతన బ్రిడ్జి పాత బిల్లులు 16 కోట్లు ఇచ్చిన ఘనత మా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిదే కాంగ్రెస్ పార్టీదే,అని మిగతా పనులు రానున్న రోజుల్లో అతి వేగంగా జరుగుతాయని,నిరంతరం ప్రజలకోసం పనిచేసే మా నాయకుడు,పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై అవాస్తవ ఆరోపణలు చేస్తే మేము ఊరుకోమని హెచ్చరించారు.ఎన్నో ఏళ్లుగా కనిపించని అభివృద్ధి నేడు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోందని,కాజీపేటలోని ప్రతి డివిజన్,ప్రతి గల్లీలో సైడ్ డ్రైన్లు,సీసీ రోడ్ల నిర్మాణ పనులు 90 శాతం పూర్తయ్యాయని,మిగిలిన పనులు కొనసాగుతున్నాయని మీడియా ముందు తెలిపారు.కేవలం మా నాయకుడు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాజీపేట అభివృద్ధి శర వేగంగా జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆరూరి సాంబయ్య (ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్,హనుమకొండ జిల్లా),సుంచు అశోక్ (మాజీ కార్పొరేటర్),ఎం.డి.అంకూష్ (బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హన్మకొండ జిల్లా),పాలడుగుల ఆంజనేయులు( భద్రకాళి దేవస్థాన డైరెక్టర్),షేక్ అజ్గర్ (47వ డివిజన్ అధ్యక్షులు),భైరబోయిన రమేష్ (డీసీసీ సెక్రటరీ),సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంచు సుధాకర్,మంతుర్తి బొంద్యాలు, శివరాం, తాడూరి ప్రశాంత్,జక్కుల నవీన్,గాలి శీను, పూర్ణచందర్,విజయ్,సెలవెరి శీను,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్రమంగా రోడ్డు ఆక్రమిస్తున్నారని హనుమకొండ కలెక్టరేట్‌కు ఫిర్యాదు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ లక్ష్మీపురం న్యూ బస్టాండ్ సమీపంలోని కాలనీలో రాజబాబు గందె కృష్ణ అనే వ్యక్తులు తన ఇంటి స్థలం కు ఆనుకొని ఉన్న రోడ్డు పై ప్రహరి గోడ నిర్మించి రోడ్డును ఆక్రమించారని...ఆక్రమణ దారులపై చర్యలు తీసుకొని కాలనీవాసులకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని ఇన్చార్జి కలెక్టర్ ఎన్.రవికి ప్రజావాణిలో కాలనీవాసులు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదును వెంటనే సంబంధిత జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ కు అప్పగించి సమస్యను పరిష్కరించాలని ఇన్చార్జ్ కలెక్టర్ ఎం రవి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నవీన్,శీను,సతీష్,చిదరాల శ్రీను,సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# 80 ఫీట్ల నాలా బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి

**• వివిధ ప్రజా సంఘాలు డిమాండ్**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** చిన్న వడ్డేపల్లి చెరువు 80 ఫీట్ల నాలా బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని జి డబ్ల్యూ ఎం సి కమీషనర్ కు వినతి పత్రం సమర్పించారు.చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్,పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్,మంజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పోతన వెంకటేశ్వర్లు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్ తదితరులు కమీషనర్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం మాట్లాడుతూ...13 వ డివిజన్ లోని దేశాయి పేట శివారు చిన్న వడ్డేపల్లి చెరువు కు 80 ఫీట్ల నాలా ఉన్నది,అట్టి నాలా బఫర్ జోన్ లో భారీ భవన సముదాయం అక్రమశీగా నిర్మాణం జరుగుతున్నది.సుప్రీం కోర్టు తీర్పు కు విరుద్ధంగా నాలా బఫర్ జోన్ లో జి డబ్ల్యూ ఎం సి పర్మిషన్ ఎలా ఇచ్చిందని,వెంటనే కమీషనర్ విచారణ చేపట్టి ఇచ్చిన పర్మిషన్ ను రద్దు చేసి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి చెరువు నాలా బఫర్ జోన్ ను కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

# పని ప్రదేశంలో పాముకాటుతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉంద్రాతి వెంకన్న పని ప్రదేశంలో పాముకాటుకు గురై దురదృష్టవశాత్తు మృతి చెందడం అత్యంత బాధాకరమని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అన్నారు.మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మునిపంపుల గ్రామంలో వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా గొరిగే సోములు మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ఉపాధి పొందుతున్నారని, ఇటువంటి ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ శాఖ ద్వారా అందాల్సిన ప్రమాద బీమా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఎక్స్‌గ్రేషియా ఇతర అన్ని ఆర్థిక సహాయాలను ఆలస్యం లేకుండా మంజూరు చేసి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల భద్రత కోసం పని ప్రదేశాల్లో యజమానులు తగిన రక్షణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వంగాల మారయ్య,బుడ్డ ప్రసాద్, నాయకులు బూడిద ముత్యాలు, బూడిద నర్సింహా,గాదె గౌరీ శంకర్,జిట్ట వెంకన్న, బూడిద స్వామి,గట్టు మోహన్, మాస్కు వెంకన్న, గట్టు నగేష్ కార్మికులు, గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె ప్రాంతంలో మెగా హెల్త్ క్యాంపు

**• బంజరపల్లి సర్పంచ్, నెక్కొండ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు భుక్య రమేష్ రాథోడ్**






**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బంజర పల్లి గ్రామంలో మెగా హెల్త్ క్యాశీప్ నిర్వహించిన బంజేరుపల్లి సర్పంచ్, నెక్కొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్.బంజరపల్లి గ్రామంలో వర్షాకాల లో సీజనల్ వ్యాధులను ప్రబలకుండా గ్రామంలో సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించడం జరిగింది..మెడికల్ సూపర్వైజర్, మెడికల్ ఆఫీసర్ ,ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్ సహకారంతో క్యాంప్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్ర సుజాత-రాజు,వార్డు మెంబర్ మహేశ్వరి సెక్రెటరీ బీరు రాధిక బోడ భాస్కర్ నాయక్, మరియు గ్రామ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కార్మికుల సమస్యల కోసం ఏఐటియుసి సమరశీల పోరాటాలు

**- ఏం,నరసింహ ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి**




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఏం నరసింహ పేర్కొన్నారు,నెక్కొండ వాసవి కళ్యాణ మండపం లో జరిగిన ఏఐటీయూసీ వరంగల్ జిల్లా 4వ,మహాసభ లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశంలో ఏర్పడిన మొట్టమొదటి సంఘం ఏఐటియుసి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల్ని తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. పెట్రోల్ ,వంట గ్యాస్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్ల ధనవంతులు మరింత ధనవంతులుగా పేదవారు మరింత పేదవారిగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక లోకం కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని అన్నారు.భారతదేశంలో 1920 అక్టోబర్ 31 ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు .స్వాతంత్రానికి పూర్వమే కార్మిక చట్టం, ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక వివాధాల చట్టం ,కనీస వేతన చట్టం, సాధించుకోవడం జరిగింది . బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయుటకు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో కార్మిక వర్గాన్ని సంఘటితము చేసి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా స్వతంత్ర సాధనే ధ్యేయంగా విరోచిత పోరాటాలు చేసిన గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. సామ్రాజ్యం వాద పెట్టుబడిదారుల చేతుల్లో నలిగిపోయిన కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిన అనేక ఉద్యమాల ద్వారా కార్మిక చట్టాలను హక్కులను సాధించిన ఏకైక సంఘం ఏఐటీయూసీ . పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల్ని బానిసలుగా మారుస్తుందని ఆరోపించారు. పని గంటల పెంచి కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడే విధంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు మారుస్తుందని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాల అవుతున్న నేటికీ రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల ,జీవితాలు మారలేదు కనీస వేతనం లేక , పీఎఫ్, ఈఎస్ఐ అమలు నోచుకోక శ్రమదోపిడికి గురవుతున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె బాషామియా మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో ప్రభుత్వం విఫలమైందనీ అన్నారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్దం కావాలని కోరారు. ఉపాధి హామీ పథకం నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని ఆరోపించారు.ఈ మహాసభలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల రవి,పంజాల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ గౌరవాధ్యక్షులు పనాస ప్రసాద్ డిప్యూటీ కార్యదర్శి మునీశ్వరుడు,వర్కింగ్ ప్రెసిడెంట్ దండు లక్ష్మణ్ ఎం గోవర్ధన్, గుండె బద్రి, ఎండి యాకూబ్, జాన్ పాల్ ఉప్పల రవి, దామర కృష్ణ,విజయ సైదాబీ, మేరీ, రమేష్, లావణ్య, శ్వేత, సంధ్యారాణి, ఒడ్డూరి సంపత్ ,శ్రీను, మంకాల కిషన్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.ముందుగా పట్టణంలో బారి కార్మిక ప్రదర్శన నిర్వహించటం జరిగింది..

# హైదరాబాద్‌లో చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 4:** తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యుల అభినందన సభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ చేతుల మీదుగా బోగారం చేనేత సహకార సంఘం పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.సన్మానం పొందిన వారిలో బోగారం చేనేత సహకార సంఘం అధ్యక్షులు వనం కృష్ణయ్య, ఉపాధ్యక్షులు రచ్చ ఆనంద్, కార్యదర్శి గుర్రం లక్ష్మణ్ బాబు, కోశాధికారి రాపోలు సత్యనారాయణ ఉన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ మాట్లాడుతూ, చేనేత సహకార సంఘాల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు సమిష్టిగా కృషి చేసి చేనేత కార్మికుల సంక్షేమం కోసం మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, చేనేత కార్మికులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# రఘువీర్‌రెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్

● ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 4:** ఇటీవల ప్రమాదంలో కాలు విరిగి చికిత్స పొందుతున్న మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్లి రఘువీర్‌రెడ్డిని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ మంగళవారం హనుమకొండలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ బట్టు నాయక్ , సాదుల లింగారెడ్డి, కొమ్మినేని సతీష్, సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, జిల్లా, మండల, యువ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షం.. క్షణాల్లో స్పందన..

# ట్రాఫిక్‌కు ఊరట!

● నిజాంపేట్ సీఎంఆర్ ముందు నీటిమయమైన రహదారి

● సత్వర చర్యలతో రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులుహైడ్రా బృందం

● వాహనదారులకు ఇబ్బందులు లేకుండా నీటిని తొలగించి ట్రాఫిక్ పునరుద్ధరణ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 4:** నిజాంపేట్ సీఎంఆర్ షాపింగ్ మాల్ ముందు గంటపాటు కురిసిన భారీ వర్షంతో రోడ్డుపై వర్షపు నీరు నిలిచి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని వెంటనే గమనించిన మియాపూర్ ట్రాఫిక్ సీఐ నరసింహారెడ్డి, ఎస్సై సత్యానందం హైడ్రా ఇన్‌చార్జ్ బెనర్జీకి సమాచారం అందించారు. స్పందించిన హైడ్రా బృందం హుటాహుటిన చేరుకుని నిలిచిన వర్షపు నీటిని తొలగించి ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగేలా చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో హైడ్రా సూపర్వైజర్ శంకర్, సాయినాథ్, అబ్దుల్, భక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యసన విముక్త "భారతావని" కై కృషి చేద్దాం

**మాదకద్రవ్యాల నిర్మూలనకై బ్రహ్మకుమారీలు చేస్తున్న సేవలు అభినందనీయం**

**కృషి ఐటిఐలో జరిగిన అవగాహన సదస్సులో భువనగిరి సిఐ అర్జున్**




**తొలి అక్షరం/వలిగొండ ఆగస్టు 04:** సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భారతావనిని ఎలాంటి దురలవాట్లు లేని దేశంగా పునర్ నిర్మించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువతపై ఉందని భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యేశమోని అర్జున్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం మరియు ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నశాముక్త భారత్ 10 కోట్ల ప్రతిజ్ఞల మెగా క్యాంపెయిన్ కార్యక్రమాన్ని స్థానిక కృషి ఐటిఐ క్యాంపస్లోని దరిపల్లి అనంత రాములు ఆడిటోరియం హాల్లో ఆయన మంగళవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈరోజు మనం తీసుకునే మంచి నిర్ణయాలే రేపటి భవిష్యత్తుకు ఆధారమని తెలిపారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకు, వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ పిల్లల బంగారు భవిష్యత్తుకై కళాశాలలకు పంపుతున్నారని వారి కలలు సాకారం చేయడానికి విద్యార్థులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన జీవితం భవిష్యత్తును ఉజ్వలంగా మారుస్తుందని తెలిపారు. సరదా కోసమని కొంతమంది సిగరెట్, గుట్కా, తంబాకు, డ్రగ్స్, గంజాయి, తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, సరదా కోసం చేసే తప్పులు సరిదిద్దుకోలేని తప్పులు గా మారి జీవితాలు చీకటిమయం కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈరోజుల్లో ఎక్కడ చూసినా ప్రతి ఒక్కరూ హక్కుల కోసమే మాట్లాడుతున్నారు తప్ప హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని కోరారు. విశ్వశాంతికై ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని, ఈ సంస్థ చూపించే శాంతి మార్గం అనుసరణీయమని, మాదకద్రవ్యాల నిర్మూలనకు, వ్యసన విముక్తికై సంస్థ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భువనగిరి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కర్నాటి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు మహనీయులు చూపిన మార్గంలో నడవాలని, ఉత్తమ విద్యతో పాటు ఉత్తమ గుణాలను అలవర్చుకున్నప్పుడే చరిత్రవంతులు గా కాగలరని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిచ్చి మానసిక దృఢత్వాన్ని పెంపొందించు కోవాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మంచి అలవాట్లు ఉన్న వ్యక్తులను స్నేహితులుగా ఎంచుకోవాలని చెడు వ్యసనాలు ఉన్న వ్యక్తుల స్నేహం చేసి తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. కొంతమంది ప్రలోభాలకు ప్రేరేపితమై చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి కోర్టు కేసుల నేపథ్యంలో ఉన్నత ఉద్యోగ అవకాశాలను కోల్పోయిన ఉదంతాలను వివరించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం భువనగిరి ఇంచార్జ్ చంద్రావతి అక్కయ్య మాట్లాడుతూ భారత ప్రభుత్వం బ్రహ్మకుమారి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో వ్యసన విముక్తికై 10 కోట్ల మంది చేత ప్రతిజ్ఞ చేయిస్తున్నామని ఇందులో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సత్య యుగంలో నరుడు నారాయణునిగా నారీ శ్రీ మహాలక్ష్మిగా ఉండేదని అలాంటి దైవీ గుణాలను అందరిలో పెంపొందించి భారత్ ను స్వర్ణిమ భారత్ గా మార్చడానికి బ్రహ్మకుమారీస్ సంస్థ అహర్నిశలు పాటుపడుతుందని తెలిపారు. రావణ దహనం అంటే బొమ్మను కాల్చడం కాదని ప్రతి ఒక్కరిలో ఉన్న కామం, క్రోదం, లోభం, మోహం, అహంకారం, మద్యం, జూదం, సిగరెట్, తంబాకు, గుట్కాలాంటి దుర్గుణాలని వీటిపై ఎవరికివారుగా విజయం సాధించినప్పుడే నిజమైన రావణసంహారం జరుగుతుందని తెలిపారు. కృషి ఐటిఐ, వాత్సల్య విద్యా సంస్థల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు చూపిన మంచి మార్గంలో పయనించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ విద్యా బుద్ధులతో పాటు నైతిక విలువల శిక్షణ తరగతులను కూడా నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీ వాగ్దేవి జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల అధ్యాపకులు కొలను శ్రావణ్ రెడ్డి, వీరయ్య మరియు విద్యార్థులు, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, మహేందర్ మరియు విద్యార్థులు కృషి ఐటిఐ అధ్యాపకులు నామోజు రమేష్, చామకూర శ్యామ్ కుమార్,గుమ్మిడెల్లి రమేష్ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వ్యసన విముక్తా భారతావనికై కృషి చేస్తాం అని ప్రతిజ్ఞ చేశారు. ఐశ్వర్య బ్రహ్మకుమారిస్ సంస్థ నుండి బికె బాలేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బికెచారి, బికె రామేశ్వర్, బికె జహంగీర్ కుమార్,బికె అరుణ సిబ్బంది పాల్గొన్నారు.

# నింగికి ఎగిసిన ఉద్యమ కెరటం గంధ మల్ల బాలయ్య

**- తొలి దశ ఉద్యమకారునికి నివాళులర్పించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్**



**తొలి అక్షరం/వలిగొండ, ఆగస్టు 04:** ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య గుండెపోటుతో సోమవార తెల్లవారుజామున మరణించగా ఆయనకి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన స్వగ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో పొందుపరచిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, మొగుళ్ళ శ్రీనివాస్, పలుసం రమేష్,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, సాయిని యాదగిరి బొడిగెసుదర్శన్, ఐటిపాముల పుష్పమ్మ, మల్లం వెంకటేశం, ఎక్కలదేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాస చారి, కొత్త రామ చందర్ ,దండ మల్లికార్జున్ ,కొండూరు సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, దండ మల్లికార్జున్,ఎదురుగట్ల యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, ఎడవల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# వీధి వ్యాపారుల చట్టం2014ను కాలరాస్తున్నది అధికారులు, ప్రజాప్రతినిధులే

**కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్**

**ఇప్పటికైనా వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్**

**వ్యాపారులను వేధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని వెల్లడి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 04:** ప్రజలకు నిత్యావసర వస్తువులు తొలుత అందుబాటులో ఉంచేది వీధి వ్యాపారులేనని, అలాంటి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. వీధి వ్యాపారుల జీవనోపాధిని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల (జీవనోపాధి రక్షణ మరియు వీధి వ్యాపార నియంత్రణ) చట్టం2014ను తీసుకొచ్చిందని, అయితే ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే దానిని నిర్లక్ష్యం చేస్తూ వీధి వ్యాపారులను వేధించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. షాద్‌నగర్‌లో రోడ్డు విస్తరణ పేరుతో జరిగిన చర్యల్లో ప్రధానంగా వీధి వ్యాపారుల డబ్బాలు, బండ్లనే తొలగించారని, అయితే పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన భవనాలపై అదే స్థాయిలో చర్యలు తీసుకున్నారా అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులు ఇబ్బందికరమైన ప్రాంతాల్లో వ్యాపారం నిర్వహిస్తే, చట్టం ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీ సమావేశమై వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కానీ షాద్‌నగర్‌లో అలాంటి విధానం అమలులో కనిపించడం లేదని ఆయన అన్నారు. చౌరస్తా ప్రాంతంలో సమస్య ఉందనే పేరుతో టెలిఫోన్ ఎక్స్చేంజ్, పాల కేంద్రం గోడ సమీపంలో ఉన్న వీధి వ్యాపారుల డబ్బాలను పనికిరాకుండా ధ్వంసం చేశారని, అయితే అక్కడ ఆర్ అండ్ బీ శాఖ నిర్మించిన డ్రైనేజీ అవతలే ఆ డబ్బాలు ఉన్నాయని గుర్తు చేశారు. అదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న ఒక బార్ అండ్ రెస్టారెంట్ గోడను మాత్రం కనీసం ముట్టుకోడానికి కూడా అధికారులు ధైర్యం చేయలేదని విమర్శించారు.వీధి వ్యాపారుల పట్ల వివక్ష చూపుతూ, వారి జీవనోపాధిని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని పినపాక ప్రభాకర్ పేర్కొన్నారు. వెంటనే వీధి వ్యాపారుల చట్టం2014ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఇప్పటి వరకు చట్టాన్ని నిర్లక్ష్యం చేసి వీధి వ్యాపారులను ఇబ్బందులకు గురి చేసిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై త్వరలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసి, వీధి వ్యాపారుల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు పినపాక ప్రభాకర్ తెలిపారు.

# నర్సింహులపేటలో ఘనంగా మొక్కల పంపిణీ

● పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటాలి: సర్పంచ్, ఉపసర్పంచ్



**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 4:** నర్సింహులపేటలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, ఉపసర్పంచ్ కాస యాకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు."ఒక్క ఇంటికి ఒక మొక్క ప్రతి మనిషికి పచ్చని బాధ్యత" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, ఉపసర్పంచ్ కాస యాకయ్య కోరారు. అందరూ కలిసికట్టుగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి నర్సింహులపేటను ఆదర్శ పర్యావరణ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డ్ సభ్యులు, పంచాయతీ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో షాద్ నగర్ ఇండో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్రస్థాయి పోటీలకు అశ్విత్ చారి, అశికా రెడ్డి ఎంపిక.**

**పరుగుల పందెంలో మెరిసిన ఇండో స్కూల్ చిన్నారులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో షాద్ నగర్ ఇండో స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.అండర్-6 బాలుర విభాగంలో అశ్విత్ చారి 150 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించాడు. అండర్-6 బాలికల విభాగంలో అశికా రెడ్డి 150 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. అండర్-10 బాలికల విభాగంలో అలోఖ్య జట్టి 300 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానం సాధించగా, అండర్-8 బాలికల విభాగంలో అస్రా తభస్సుమ్ 200 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ నెల 7న వరంగల్‌హనుమకొండలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అండర్-6 విభాగంలో అశ్విత్ చారి, అశికా రెడ్డి ఎంపిక కావడం పాఠశాలకు మరో గౌరవంగా నిలిచింది.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను షాద్ నగర్ ఇండో స్కూల్. చైర్మన్ సాగర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాంబినో రాజు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాలతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

# పంచాయతీ భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం అభినందనీయం

**పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్**
**భవన నిర్మాణ పనులను**
**పరిశీలించిన అధికారులు**
**సర్పంచ్ చందు నాయక్‌ను**
**అభినందించిన అధికారులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు సర్పంచ్ చందు నాయక్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చేపట్టడం అభినందనీయమని షాద్ నగర్ పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ లో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను డి ఈ శ్రీనివాస్, ఏఈ గోపాల్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనుల్లో సర్పంచ్ చందు నాయక్ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. స్టీల్, సిమెంటు, ఇసుక వంటి వస్తువులను ఉపయోగించి భవన నిర్మాణ పనులను చేపట్టడం, నాణ్యత ప్రమాణాలకు పెద్దపీట వేయడం అభినందనీయమని సూచించారు. పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం 20 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, ఈ నిధులకు అనుగుణంగా పనులు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో నూతనంగా చేపట్టిన అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను సైతం అధికారులు పరిశీలించారు. సర్పంచ్ చందు నాయక్ చేపట్టిన అభివృద్ధి పనులను చూసి అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. అయ్యవారిపల్లి గ్రామం నుండి జయరాం తండా వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించేందుకుగాను చేపట్టనున్న పనులను పరిశీలించారు. బీటీ రోడ్డు నిర్మాణంలో చేపట్టనున్న కల్వర్టులు, వ్యవసాయ పొలాల రైతులతో అధికారులు నేరుగా చర్చించారు. పట్టా భూములు, రోడ్డు నిర్మాణ పనుల్లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా అనే విషయాలను సైతం రైతులను అడిగి తెలుసుకున్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతోనే ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ చందు నాయక్ తెలిపారు. మున్ముందు పంచాయతీ అభివృద్ధిని మరింత చేసేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ చందు నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపరిగడ్డ ఉపసర్పంచ్ శ్రీలత తిరుపతయ్య తోపాటు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గోరింటాకు పండుగ వేడుకలు

- గోరింటాకు సోయగాలతో కళకళలాడిన కృష్ణవేణి ఉన్నత పాఠశాల
- కృష్ణవేణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తాన




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 04:** ఆషాఢ మాసం సందర్భంగా స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సంప్రదాయాలకు ప్రతీకగా గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థినులు, వారి మాతృమూర్తులు, ఉపాధ్యాయినులు ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రఫత్ సుల్తాన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు విద్యార్థినుల చేతులకు అందమైన గోరింటాకు డిజైన్లు వేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఫత్ సుల్తాన మాట్లాడుతూ గోరింటాకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందన్నారు. గౌరీదేవికి ప్రతీకగా భావించే గోరింటాకును ఆషాఢ మాసం, శ్రావణ మాసం, వివాహ వేడుకలు వంటి శుభ సందర్భాల్లో తప్పనిసరిగా వినియోగిస్తారని చెప్పారు. గోరింటాకును ముద్దగా నూరి చేతులు, పాదాలకు పెట్టుకోవడం వల్ల అందంతో పాటు చల్లదనాన్ని కూడా ఇస్తుందని వివరించారు. పెద్దలు "గోరింటాకు ఎర్రగా పండితే మంచి వరుడు లభిస్తాడు" అనే విశ్వాసాన్ని తరతరాలుగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. సంప్రదాయ విలువలను చిన్నారులకు పరిచయం చేయడం, భారతీయ సంస్కృతిపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని గోరింటాకు పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# లింగారెడ్డిగూడలో ఘనంగా వనమహోత్సవం

**గ్రామస్తులకు పండ్ల మొక్కల పంపిణీ**
**పాఠశాల ఆవరణలో మొక్కల**
**నాటకం.. వనమహోత్సవాన్ని**
**విజయవంతం చేసిన గ్రామస్తులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 04:** ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు వివిధ రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేయడంతో పాటు స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు గోదా లక్ష్మయ్య యాదవ్, మెహరాజ్, శశాంక్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు గోదా రమేష్ యాదవ్, దాదేమియా, మంగలి మల్లేష్, కాల్ అప్ప, లక్ష్మారెడ్డి, బస్తాపురం అంజయ్య, శివకుమార్, సంగ్రామ్, మహేందర్ తదితరులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

# మోత్కూలగూడలో భక్తిశ్రద్ధలతో ఘనంగా మైసమ్మ, పోచమ్మ తల్లి బోనాలు

- తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా మోత్కూలగూడలో బోనాల మహోత్సవం
- సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా మైసమ్మ, పోచమ్మ బోనాలు





**తొలి అక్షరం/నందిగామ,ఆగస్టు 04:** షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామంలో మైసమ్మ, పోచమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల సయ్యాట, డప్పు వాయిద్యాలు, జానపద కళారూపాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల జైజై ధ్వానాలతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వానరసి నరసింహ, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నరసింహులు, వార్డు సభ్యులు, పార్టీలకు అతీతంగా గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# రవీందర్ రెడ్డికి ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ పరామర్శ

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**



**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 4:** డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ నర్సింహులపేట మండల కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డిని మంగళవారం తొర్రూరులోని టీచర్స్ కాలనీలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చేయి విరగడంతో చికిత్స పొందుతున్న రవీందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ వైద్యుల సూచనలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింహులపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జినుకల రమేష్, జిల్లా కార్యదర్శులు సోమిరెడ్డి, కొమ్మినేని సతీష్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్, దంతాలపల్లి సర్పంచ్ బాలాజీ, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జైపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చల్ల మధుకర్ రెడ్డి, దంతాలపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, పడమటి గూడెం ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురుపాల్ రెడ్డి, లింగారెడ్డి, సోమిరెడ్డి, మండల నాయకులు చంద్రమోహన్, హరిలాల్, వాసు, దైద వెంకన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 6 విద్యార్థుల మహా ధర్నాను విజయవంతం చేయాలి: ఎస్ఎఫ్ఐ

- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి 'ఛలో హైదరాబాద్'
- విద్యా హక్కుల సాధనకు విద్యార్థులు ఐక్యం కావాలి: వడ్ల శ్రీకాంత్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 04:** విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్య బలోపేతమే లక్ష్యంగా ఆగస్టు 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' విద్యార్థుల మహా ధర్నాను విద్యార్థులంతా విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ మహా ధర్నా ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యా హక్కులను పరిరక్షించడం, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం వంటి డిమాండ్ల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి విద్యార్థి బాధ్యతగా పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయాలని శ్రీకాంత్ కోరారు. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు పరిసర ప్రాంతాల డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన సమావేశంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, చరణ్, నాయకులు శివ, రాంచరణ్, తరుణ్, రాజేష్, శ్రీనేతన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి... దేశభక్తిని చాటి చెప్పండి...

**'హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం లను సక్సెస్ చేయండి...**
**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**



**తొలి అక్షరం/కరీంనగర్ ఆగస్టు 4:** ఆగస్టు 15న జరగబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం, 'తిరంగా యాత్ర' లను సక్సెస్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని పార్లమెంటు కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం కు సంబంధించి మండల అధ్యక్షులతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తిరంగా యాత్ర నిర్వహణ కోసం బిజెపి శ్రేణులు సమాయత్తం కావాలని, దేశభక్తిని చాటేలా ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు నియోజకవర్గాల్లో తిరంగా యాత్రలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టి, ప్రజలు విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. అలాగే ఆగస్టు 12 నుంచి 14 వరకు మహాపురుషుల, స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు శుద్ధి చేసి , స్మారక చిహ్నాల చుట్టూ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు అన్ని మండలాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఆగస్టు 14న దేశ విభజన నాటి దారుణాలను గుర్తుచేసుకుంటూ ఎగ్జిబిషన్లు, హాల్ మీటింగ్‌లు ఏర్పాటు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఆగస్టు 10 నుండి ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. మండల నియోజకవర్గ స్థాయిల్లో తిరంగా యాత్రలు, బైక్ ర్యాలీలు నిర్వహించి, దేశ సరిహద్దులను కాపాడిన అమరవీరుల కుటుంబాలను, ఫ్రీడమ్ ఫైటర్స్ ను బీజేపీ నాయకులు స్వయంగా కలిసి గౌరవించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా బీజేపీ జాతీయ నాయకత్వం ఈ ప్రచారాన్ని కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ప్రతి పౌరుడిని మానసికంగా దేశంతో అనుసంధానించే సామాజిక ఉద్యమంగా మార్చాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహిస్తుందని గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండనాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, తిరంగా అభియాన్ ప్రోగ్రాం కన్వీనర్ సాయిని మల్లేశం, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ , బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాజు అడిచెర్ల మోర్చాల అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ, సంఘ నరేష్, ఆకుల రాజేందర్ జోన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతె గంగారెడ్డి మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## శంకర్ కుమార్తె అదితి కొత్త చిత్రం 'వన్స్ మోర్'...

ప్రముఖ దర్శకుడు శంకర్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అదితి శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'వన్స్ మోర్'. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ రొమాంటిక్ డ్రామా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అర్జున్ దాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది. విఘ్నేశ్ శ్రీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ప్రకటనతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మిలియన్ డాలర్ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని పంచుకుంది. "పండగ రోజు ఇదే. నిరీక్షణకు తెరపడి ప్రేమ మొదలయ్యే చోటు. మా ప్రేమ క్యాలెండర్‌లో ఇష్టమైన తేదీ దొరికింది. 'వన్స్ మోర్' ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది" అని పోస్ట్ చేసింది. ఈ సినిమాకు పలు ఆకర్షణలు ఉన్నాయి. ముఖ్యంగా, మలయాళంలో 'హృదయం', తెలుగులో 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో చార్ట్‌బస్టర్ ఆల్బమ్స్ అందించి సంచలనం సృష్టించిన ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్, ఈ సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. అర్జున్ దాస్, అదితి శంకర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో మోడల్, నటి సోనా ఒలికల్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు అరవింద్ విశ్వనాథన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, నాష్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. రాజ్ కమల్ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మిలియన్ డాలర్ స్టూడియోస్ పతాకంపై యువరాజ్ గణేశన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హరీశ్ దురైరాజ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, విజయ్ ఎంపీ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

### అప్పుడు క్లాప్ అసిస్టెంట్.. ఇప్పుడు అదే హీరోకి ప్రొడ్యూసర్..

## నానిది అసలైన విజయం!



సినీ పరిశ్రమలో ఎవరి జాతకం ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పలేం. ఒకప్పుడు క్లాప్ అసిస్టెంట్‌గా పనిచేసిన వ్యక్తి, రెండు దశాబ్దాల తర్వాత అదే హీరోతో సినిమా నిర్మించే స్థాయికి ఎదగడం నిజంగా ఓ అద్భుతం. అలాంటి స్ఫూర్తిదాయక ప్రయాణమే నేచురల్ స్టార్ నానిది. హీరో నితిన్ కథానాయకుడిగా, నాని సమర్పణలో 'అలియాస్ రుక్మిణీ' అనే కొత్త చిత్రం నిన్న హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. సుమారు 21 ఏళ్ల క్రితం, 2005లో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నితిన్ హీరోగా నటించిన 'అల్లరి బుల్లోడు' సినిమాకు నాని క్లాప్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అప్పట్లో నితిన్‌పై చిత్రీకరించిన సన్నివేశాలకు క్లాప్ కొట్టిన నాని, ఇప్పుడు అదే నితిన్ సినిమాకు నిర్మాతగా మారి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టడం విశేషం. ఈ రెండు సందర్భాలకు సంబంధించిన ఫొటోలను పోలుస్తూ.. 'ఇదే కదా అసలైన సక్సెస్' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకుడు కావాలనే లక్ష్యంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నాని, లెజెండరీ డైరెక్టర్ బాపు వద్ద 'రాధా గోపాళం' సినిమాకు, ఆ తర్వాత రాఘవేంద్రరావు వద్ద డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా స్వయంకృషితో పైకొచ్చారు. అనుకోకుండా 'అష్టా చమ్మా' చిత్రంతో హీరోగా మారి, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, సినిమా సినిమాకు తన నటనను మెరుగుపరుచుకుంటూ ప్రేక్షకుల హృదయాల్లో పక్కింటి కుర్రాడిగా స్థానం సంపాదించారు. ఒకప్పుడు మినిమమ్ గ్యారెంటీ హీరోగా పేరు తెచ్చుకున్న నాని, ఇప్పుడు రూ.100 కోట్ల మార్కెట్ ఉన్న స్టార్‌గా ఎదిగారు. హీరోగానే కాకుండా నిర్మాతగానూ అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తున్నారు. ఒకప్పుడు క్లాప్ అసిస్టెంట్‌గా ఉన్న స్థాయి నుంచి, అదే హీరోతో సినిమా నిర్మించే స్థాయికి ఎదగడం ఆయన పట్టుదలకు, కష్టానికి నిదర్శనం. త్వరలో ఆయన మెగాస్టార్ చిరంజీవితోనూ ఓ సినిమా చేయనుండటం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుంది.



## నా పర్సనల్ లైఫ్ గురించి మీకేం తెలుసు?

### : పుకార్లపై అనుపమ పరమేశ్వరన్ ఘాటు స్పందన

యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న సందేశాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తమిళ నటుడు ధృవ్ విక్రమ్‌తో ప్రేమాయణం ముగిసిందని, ఆ బ్రేకప్ బాధలోనే ఆవేదనతో కూడిన పోస్టులు పెడుతోందంటూ నెట్టింట పుకార్లు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్పందించిన అనుపమ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. "నా అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఏం పోస్ట్ చేయాలనేది పూర్తిగా నా వ్యక్తిగత హక్కు, నా సొంత నిర్ణయం. నా బాధను ఇతరుల ముందు ప్రదర్శించి సానుభూతి పొందాల్సిన అవసరం నాకు లేదు. ఒక సాధారణ మహిళగా జీవితంలో ఎదుర్కొనే మార్పుల గురించే నేను మాట్లాడాను. ఆ మార్పులను సమాజంతో ధైర్యంగా పంచుకోవడం నాకు గర్వంగా అనిపిస్తోంది. నా జీవితం, నా పర్సనల్ లైఫ్ గురించి బయట ఉన్న మీకేం తెలుసు? ఇది నా ఇన్‌స్టాగ్రామ్, నాకు నచ్చినవి నేను పోస్ట్ చేసుకుంటాను. నన్ను ప్రశ్నించడానికి మీరెవరు?" అంటూ ఆమె ఘాటుగా సమాధానమిచ్చింది. మరోవైపు రొటీన్ కథలకు భిన్నమైన ప్రాజెక్టులను ఎంచుకుంటున్న అనుపమ, ప్రస్తుతం 'క్రేజీ కల్యాణం' అనే చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు బద్రప్ప సారథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తరుణ్ భాస్కర్, నరేశ్, అఖిల్ ఉడ్డెమారి కీలక పాత్రలు పోషిస్తున్నారు. పర్సనల్ లైఫ్‌పై వచ్చిన వదంతులకు సూటిగా చెక్ పెట్టిన అనుపమ వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

## విశ్రాంతి తీసుకుంటున్న తారక్..

### నాన్ స్టాప్ గా జరుగుతున్న 'డ్రాగన్' షూటింగ్



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ భుజానికి గాయమైన సంగతి తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల పర్యవేక్షణలో మెరుగైన చికిత్స అందుతుండగా, మరో రెండు వారాల పాటు ఆయన షూటింగ్‌కు దూరంగానే ఉండే అవకాశం ఉందని సినీ వర్గాలు వెల్లడించాయి. హీరో అందుబాటులో లేనప్పటికీ ఆయన నటిస్తున్న 'డ్రాగన్' చిత్ర బృందం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ముందడుగు వేస్తోంది. సమయం వృథా కాకుండా నాన్-స్టాప్ షూటింగ్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ లేని సన్నివేశాలను దర్శకుడు ప్రశాంత్ నీల్ చిత్రీకరిస్తున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఆయన పూర్తి కోలుకుని సెట్స్‌లో అడుగుపెట్టిన వెంటనే ఆయనకు సంబంధించిన కీలక ఘట్టాలను చిత్రీకరించేలా ప్లాన్ చేస్తున్నారు. కాగా, ఈమధ్య కాలంలో టాలీవుడ్‌లో వరుసగా నటీనటులు గాయపడటం అభిమానులను కలవరపెడుతోంది. ఇటీవల సీనియర్ బాలకృష్ణ, రష్మిక మందన్న, రామ్ చరణ్ కూడా గాయపడిన సంగతి తెలిసిందే.

## జ్యోతిక నాపై నమ్మకం ఉంచింది..

### అందుకే ఆ సాహసం చేశా: సూర్య



స్టార్ హీరో సూర్య తన 'కరుప్పు' సినిమా విడుదల సమయంలో ఎదుర్కొన్న తీవ్ర ఆర్థిక కష్టాల గురించి తాజాగా వెల్లడించారు. సినిమా విడుదలకు చివరి నిమిషంలో అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చిందని, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అండగా నిలబడిందని ఆయన తెలిపారు.

ఆర్‌జే బాలాజీ దర్శకత్వంలో త్రిషతో కలిసి సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం 2026 మే 14న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని ఆర్థిక సమస్యల కారణంగా ఒకరోజు ఆలస్యమైంది. తమిళనాడులో పంపిణీకి సంబంధించిన లావాదేవీలు కొలిక్కి రాకపోవడంతో ఆ రోజు ఉదయం షోలు రద్దయ్యాయి. దీంతో సూర్య స్వయంగా రంగంలోకి దిగి, వ్యక్తిగతంగా భారీ మొత్తం చెల్లించడంతో పాటు అదనపు నిధులు సమకూర్చి మే 15న సినిమాను విడుదల చేశారు. అనేక అడ్డంకులను దాటుకుని విడుదలైన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలన విజయం నమోదు చేసింది.

ఈ నేపథ్యంలో 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఆనాటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. "ఈ విషయంలో జ్యోతికకు థ్యాంక్స్ చెప్పాలి. అది చాలా పెద్ద ఆర్థిక భారం. చివరి నిమిషంలో నా మీద పడింది. నేను అదనపు రుణాలు తీసుకుంటున్నప్పుడు ఆమె నాపై నమ్మకం ఉంచింది. ఒకవేళ ఏదైనా తేడా వస్తే, కుటుంబంగా మేమంతా కష్టాలు పడాల్సి వచ్చేది. అయినా ఆమె నా నిర్ణయాన్ని నమ్మింది" అని సూర్య వివరించారు. అయితే, జ్యోతిక మాత్రం ఈ ప్రశంసను స్వీకరించలేదు. "ఈ క్రెడిట్ నేను తీసుకోను. ఇదంతా పూర్తిగా ఆయన కృషే. సినిమాను విజయవంతం చేయాలనే ఆయన ఔదార్యం వల్లే ఇది సాధ్యమైంది" అని ఆమె బదులిచ్చారు. ఈ విజయం వెనుక దర్శకుడు ఆర్‌జే బాలాజీ, ఇతర ఫైనాన్షియర్ల కృషి కూడా ఉందని సూర్య పేర్కొన్నారు.

## ఫ్యామిలీ మెలోడీతో వచ్చిన రవితేజ..

### 'ఇరుముడి' నుంచి కొత్త పాట

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న కొత్త చిత్రం 'ఇరుముడి' నుంచి మేకర్స్ రెండో పాటను విడుదల చేశారు. 'యాలాలలో యాలాలలో' అంటూ సాగే ఈ మెలోడీ సింగిల్‌ను తాజాగా విడుదల చేశారు. కుటుంబ భావోద్వేగాలతో కూడిన ఈ పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది.

ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం సమకూర్చారు. ప్రముఖ గాయకులు హేశం అబ్దుల్ వహాబ్, సాధిక కలిసి ఆలపించారు. తెలుగుతో పాటు తమిళంలో కూడా 'మనసు తన్నాలా' పేరుతో ఈ పాటను ఏకకాలంలో విడుదల చేశారు.

'ఇరుముడి' చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ఆగస్ట్ 21న ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

